**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో**
**పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 6 జూన్ 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## మరో కొత్త నిర్ణయం దిశగా అడుగులు

- కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి
- సంక్షేమ పథకాలు, గ్యారెంటీలపై దృష్టి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతోంది. అటు పాలన. ఇటు పథకాల అమలు లో దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి మరో కొత్త నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నిర్ణయంతో రియల్ ఎస్టేట్ కు మంచి ఊపు రావడమేగాక రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పెరగనుంది. భాగ్యనగరంలో భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో సొంతింటి కలలను సాకారం చేసుకునే దిశగా మధ్యతరగతి వర్గం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి వర్గాల అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ సంస్థలు ఆకర్షణీయ మరియు అందుబాటు ధరలతో వారికి చేరువవుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే నగరంలో భారీ నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కాంగ్రెస్ సర్కార్ తగిన ఆదాయ వనరులపై దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుత పరిస్థితిలో ఆదాయాన్ని పెంచుకునే వనరుగా హెచ్ ఎండీఏ సంస్థ కనిపిస్తోంది. ఈ సంస్థ ద్వారా భారీగా నిధులను సేకరించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. అందుకే గత కొంత కాలంగా నిలిపివేసిన భూ మార్పిడులను మళ్లీ తెరపైకి తీసుకొస్తే ఎలా ఉంటుందన్న విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. గతంలో జరిగిన అవినీతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇస్తే సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారుమాస్టర్ ప్లాన్ లో భాగంగా 111 జీఓ ఎత్తివేయడంతో సీఎల్‌యూ కోసం హెచ్ ఎండీఏ కు భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. సీఎల్‌యూ అంటే ఒక జోన్ నుంచి మరో జోన్ లోకి మార్పు చేయాలంటే సీఎల్‌యూ తప్పనిసరిగా ఉండాలి. హెచ్ఎండీఏ మాస్టర్‌ప్లాన్‌లో 12 జోన్లు ఉన్నాయి. 111 జీఓ ప్రాంతాల్లోని 84 గ్రామాలను ఏ జోన్‌లోకి తీసుకోలేదు. ఈ భూములన్నీ ఆంక్షల మధ్య బయో కన్జర్వేషన్ జోన్‌లోనే ఉన్నాయి. అయితే వీటికి నాలా కన్వర్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించే అవకాశం ఉండడంతో .. సీఎల్‌యూ కింద రెసిడెన్షియల్, కమర్షియల్ ఇలా కోరుకున్న జోన్‌లకు మార్పు చేయాలని పలువురు యజమానులు అప్పట్లో హెచ్ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లోనూ కన్జర్వేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లకు మార్చాలని కొన్ని దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.

## గులాబీ పార్టీ అధ్యాయం ముగిసింది

హైదరాబాద్ **మన వార్త** : బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్లు అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడించారు.

## బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు కృషి చేశారు

- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుంది
- కేసీఆర్ బీజేపీతో బేరసారాలు చేసుకుంటున్నారు
- మోదీ గ్యారంటీకి ఉన్న వారంటీ అయిపోయింది
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ **మన వార్త** : వంద రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, మమ్మల్ని ఆశీర్వదించిన తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆయన నివాసం వద్ద ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్ల శాతం పెరిగిందని, తమ రెఫరెండంకు ప్రజలు మద్దతు తెలిపారన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం పోరాడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యకర్తలు తమ గౌరవాన్ని నిలబెట్టారన్నారు. బీజేపీ కోసం బీఆర్ఎస్ నాయకులు అవయవదానం చేసారని, బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఎంతో కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుందన్నారు. 7 నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయిందని, పార్టీ పెట్టినప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి సిద్దిపేటలో మెజారిటీ వచ్చిందని, సిద్దిపేటలో హరీష్ రావుకు పూర్తి పట్టున్నప్పటికీ తమ ఓట్లు బీజేపీకి వేయించారని, బీఆర్ఎస్ చేసిన కుట్రతోనే కాంగ్రెస్ 8 చోట్ల ఓడిపోడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు తిరస్కరించిన మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనకు విలువలు ఉంటే ప్రధాని పదవి నుండి హుందాగా తప్పుకోవాలన్నారు. ఈరోజు నుంచి మరో రెండు గంటలు అదనంగా పని చేస్తామని, రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా తనదే బాధ్యత అని రేవంత్ రెడ్డి అన్నారు. గెలుపు ఓటములు తానే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. తమకు వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడి లాగా ఉన్నాయని, వాటిని స్వీకరిస్తున్నానని అన్నారు. కేసీఆర్ బీజేపీతో బేరసారాలు చేసుకుంటున్నారని, ఆత్మ ప్రబోధానుసారం బీఆర్ఎస్ నాయకులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వాస్తవానికి లోక్‌సభ ఎన్నికలు రేవంత్ ప్రభుత్వానికి పరీక్షగా మారాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి అంతా తానై రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి ప్రచారం చేశారు. మంత్రులూ తమకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన నియోజకవర్గాల్లో శక్తి వంచన లేకుండా కృషి చేశారు.

## రవాణా శాఖ కార్యాలయాలపై ఏసీబీ దాడులు

- బీఆర్ఎస్ పాలనలో ఇన్నాళ్లూ అడ్డూ అదుపూ లేకుండా సాగిన రవాణా శాఖ అధికారుల ఆగడాలు
- అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు సైతం అక్రమాలకు అడ్డాగా మారాయి

**మన వార్త** తెలంగాణలో పలు జిల్లాలలో ఆర్టీఓ కార్యాలయాలలో, బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్ధిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ఒకేసారి అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. ఆర్టీఏ ఏజెంట్లు, ఆఫీసర్లను విచారిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇన్నాళ్లూ అడ్డూ అదుపూ లేకుండా సాగిన రవాణా శాఖ అధికారుల ఆగడాలు తారాస్థాయికి చేరుకున్నాయి. దాదాపు గత ఐదారేళ్లుగా రాష్ట్రంలోని ఆర్టీఏ కార్యాలయాలు, చెక్ పోస్టులలో భారీ ఎత్తున అవినీతి కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ మంగళవారం జరిపిన దాడుల్లో విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి. ఏకంగా కార్యాలయాలలోనే పెద్ద మొత్తంలో డబ్బులు దొరికాయి. ఇన్ని జరుగుతున్నా ఆర్టీఏ ఉన్నతాధికారులు మౌనంగా ఉన్నారంటే క్షేత్ర స్థాయిలో జరిగే తంతు మొత్తం వీళ్లకి తెలిసే జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా శాఖలో ఆన్ లైన్ సర్వీసులు అంటూ ఎంత ఊదరగొట్టినా..ఆర్టీఏ బ్రోకర్లదే హవా. ఆర్టీఏ శాఖలో కొందరు ఉన్నతాధికారులు ప్రైవేటుగా కొందరు బ్రోకర్లను నియమించుకుని వాహనదారులనుంచి అడ్డగోలుగా లంచాలు వసూళ్లు చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యావరేజ్ న ఒక్కో చెక్ పోస్ట్ లో ఏడాదికి ఆరు నుంచి ఎనిమిది కోట్ల మేరకు అవినీతి జరుగుతోందని అంచనా.

## మళ్లీ సంకీర్ణ యుగంలోకి కేంద్ర సర్కార్...

**మన వార్త** లోక్‌సభ ఎన్నికల ఫలితాలు దేశాన్ని మరోసారి సంకీర్ణ రాజకీయాల యుగంలోకి తీసుకెళ్లాయి. పదేళ్ల తర్వాత ఓటర్లు ఏ పార్టీకి మెజారిటీ ఇవ్వకుండా తీర్పు చెప్పారు. దాంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఈసారి ఓటర్లు బీజేపీకి 240 సీట్లే కట్టబెట్టడంతో కొంత నిరాశ ఎదురైనా ఎన్‌డీఏకు మెజారిటీ రావడంతో కమలనాథులు సంతృప్తి పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సొంతంగా 272 సీట్ల మెజారిటీకి మార్క్ చేరుకోలేకపోయినా, ఎన్‌డీఏ కూటమిగా 292 సీట్లు సాధించింది. దాంతో సునాయాసంగా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయబోతోంది. అయితే 2014, 2019 ప్రభుత్వాలకు భిన్నంగా నరేంద్రమోడీ తన పాలనలో మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడబోతోంది. ఎన్‌డీఏలో కీలక భాగస్వాములుగా మారిన టీడీపీ, జేడీయూ, ఎల్‌జేపీ, షిండే శివసేన, ఎన్సీపీ తదితర పార్టీల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వాన్ని నడపాల్సిందే. అయితే బీజేపీకి మెజారిటీ మార్క్ దాటకపోవడానికి గల కారణాలపైనా విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా యూపీలో ఠాకూర్లు, గుజ్జర్లు బీజేపీకి అండగా నిలబడలేదని తెలుస్తోంది. అలాగే మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీలను చీల్చడ మహారాష్ట్ర ఓటర్లకు ఆగ్రహాన్ని తెప్పించాయి. దాని ఫలితంగా బీజేపీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించబోతున్న నరేంద్రమోడీ ఆ దిశగా పట్టువిడుపులతో, భాగస్వాముల ఆకాంక్షలను సంతృప్తి పరుస్తూ పాలనను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జూన్ 9న యథావిధిగా పరీక్ష

హైదరాబాద్ మన వార్త : తెలంగాణలో జూన్ 9న జరగాల్సిన గ్రూపు1 ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయడానికి హైకోర్టు మంగళవారం (జూన్ 4) నిరాకరించింది. గ్రూప్ 11 ప్రిలిమినరీ పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ ఇద్దరు అభ్యర్థులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. జూన్ 9న ఇంటెలిజెన్స్ బ్యూరోలో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు రెండో స్క్రీనింగ్ పరీక్ష ఉన్నందున, ఈ పరీక్షకు అర్హత సాధించిన ఎం గణేష్, భూక్య భరత్ అనే ఇద్దరు అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్.. పిటిషన్‌ను కొట్టివేసి, గతంలో ప్రకటించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 4.3 లక్షల మంది అభ్యర్థుల్లో 2,75,300 మంది అభ్యర్థులు మంగళవారం ఉదయం 10 గంటలలోపు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కమిషన్ తరపు న్యాయవాది తెలిపారు. ఇద్దరు అభ్యర్థుల సౌలభ్యం కోసం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను వాయిదా వేయడం వల్ల 4 లక్షల మందిపైగా ప్రతికూల ప్రభావం పడుతుందని వాదించారు. గ్రూప్-1 పరీక్షల షెడ్యూల్‌ను చాలా ముందుగానే ప్రకటించారని పేర్కొన్న న్యాయవాది ఈ వాదనను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తిక్ అంగీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో 2 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టులకు కేవలం 700 మంది అభ్యర్థులు మాత్రమే పోటీ పడుతున్నారని, గ్రూప్-1కు 4 లక్షలకుపైగా ఆశావహులు పోటీపడుతున్నారని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. కొంత మంది ప్రయోజనం కోసం ఇన్ని లక్షల మంది భవిష్యత్తును పణంగా పెట్టడం సరికాదన్నారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయడానికి నిరాకరిస్తూ పిటిషన్‌ను కొట్టివేశారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూత

చందుర్తి ,జూన్ 05(మన వార్త ప్రతినిధి ముఖేష్ ) గాలి బీభత్సం కారణంగా నిరాశ్రయులైన కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూత అందించారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కీర్తి సంధ్య వేంకటేష్ కాయ కష్టం చేసి అప్పులు చేసి ఇల్లు నిర్మాణం చేసుకోగా ఈదురు గాలుల కారణంగా గాలి బీభత్సానికి ఇంటిపై రేకులు పూర్తిగా తొలగిపోయింది. దీంతో నీడ లేకుండా పోయింది ఈ విషయం తెలుసుకున్న వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు ఫోంచెట్టి వెంకటేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబానికి నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే తో మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తాం అని ఓదార్చడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లారపు రాజయ్య, ఈర్ల రవి, సంటి ప్రసాద్ ఈసారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మీడియా సమావేశం..

వేములవాడ, జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు): బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ 1962 తర్వాత మూడవ సారి కేంద్రంలో బీజేపీ అధికారంలో రావడం జరిగింది బండి సంజయ్ కి ఉద్యమ సమయాల్లో రాణి మెజార్టీ ఇప్పుడు వచ్చింది కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో ఎక్కడ లిక్కర్ పంచలేదు కేవలం నరేంద్ర మోడీ చరిష్మా తో గెలిచింది అనాడు విద్యాసాగర్ రావు కల్లోలిత సమయంలో కూడా ఎంపీగా గెలిచారు నరేంద్రమోడీ వేములవాడ పర్యటన చాలా సక్సెస్ అయింది దాని ఎఫెక్ట్ చాలా పడింది. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఎంఎల్ఏ లు గెలిచింది కేవలం సానుభూతి తో గెలిచారు రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తం బీజేపీ సమాయత్తం కావాలని అధిష్ఠానం పిలుపు నిచ్చారు.

## సుజాతనగర్ లో జనసేన అభిమానుల ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4 (మన వార్త ప్రతినిధి పాలుగున) సుజాతనగర్ మండలం బస్టాండ్ సెంటర్లో జనసేన అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. సుజాతనగర్ జండాల సెంటర్ నుండి బస్టాండ్ మీదుగా నాయకులగూడెం వేపల గడ్డ నుండి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు అలవాల కార్తీక్ మాట్లాడుతూ జనసేన పార్టీ 21 గెలవటం చాలా సంతోషకరమైన విషయం అని ఈ విజయం ప్రజల విజయంగా భావించాలన్నారు .ఈ ర్యాలీలో అభిమానులు భారీగా తరలివచ్చారు.

## రాజన్న సిరిసిల్ల దళిత మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు బండి సంజయ్‌కి ఘనంగా సన్మానం...

వేములవాడ, జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు): రాజన్న సిరిసిల్ల దళిత మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సంటి మహేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బండి సంజయ్ రెండవసారి ఎంపీగా గెలుపొందడం అలాగే దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి గెలుపొందడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ ను తన నివాసంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు దేశానికి బిజెపి పార్టీ శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్మి బిజెపి పార్టీకి ఓటేశారని అన్నారు మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని ప్రజలు చూడాలని కోరుకున్నారని అదే విదంగా జరిగిందని అన్నారు. బిజెపి పార్టీకి ఓటేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ నాయకుల సంబరాలు

చందుర్తి మండల జూన్ 0 5 ( మన వార్త ప్రతినిధి ముఖేష్ ) రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోపార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ ఘనవిజయాన్ని సాధించడం పట్ల బీజేపీ నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మరోసారి ప్రజలు నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని, బీజేపీకి మరోసారి ప్రజలు అవకాశామీవ్వడం చాలా శుభపరిణామమని, కరీంనగర్ లో బండి సంజయ ని భారీ మెజారిటీ తొ గెలిపించిన అందరికీ రుణపడి ఉంటామని, ఈ గెలుపు మాకు మరింత భాద్యత పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు లక్కర్స్ శశికుమార్, ఒరగంటి విజయ్, మర్రి మల్లేశం, లింగాల రాజయ్య,మార్త రాజు,సిరికొండ తిరుపతి, అత్తేన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట నాయకులు..

జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):

**–జమ్మికుంట పట్టణ బిజెపి నాయకులు...**

పార్లమెంట్ ఎన్నికలలో బీ జె పి పార్టీ తరపున మల్కాజ్ గిరి నుంచి ఎంపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పోటీచేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈటెల రాజేందర్ గెలుపుపట్ల పార్టి నాయకులు,అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ జమ్మికుంట నాయకులు,అభిమానులు ఈటెలను కలసి పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి రవికుమార్ (పి జే ఆర్) పొనగంటి మల్లయ్య, పొనగంటి సతీష్, ఆకుల పోచయ్య, ఉయ్యాల శ్రీనివాస్, పొనగంటి ఆదర్శ్, పొనగంటి వీరాస్వామి, బోనగిరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**–సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సైకిల్ ర్యాలీ**

వేములవాడ, జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు): సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ,ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోని చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందిగలమని అన్నారు. స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని,నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని ,ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. ప్రకృతి మనకు ఎంత ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమి పైకి వచ్చిందన్న విషయం చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. భూ మండలం పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని , భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లే నని , మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారము అనీ భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరము అయిన వాటిలో మొక్కలు ప్రధానమైనవి అనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేసారూ.సైక్లింగ్ , వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని , ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్ , వ్యాయమం చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్ గౌడ్,వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు , సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరి పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..

**–పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...**
**–పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు...**
**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ...**

వేములవాడ, జూన్ 05 (మన వార్త ప్రతినిధి నందు రావు): అగ్రహారం డిగ్రీ కళాశాలలో ఈ నెల 09 వ తేదీన నిర్వహించబోయే గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 09 వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1.00 గంట వరకు కొనసాగే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలలో 4699 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. గ్రూప్-1 పోస్టుల ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలలో ఉంటాదని,పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేసి జనాలు గుమిగూడకుండా చర్యలు చేపడుతామన్నారు.గ్రూప్-1 పరీక్ష కేంద్రాలలోకి అభ్యర్థులు , చీఫ్ సూపర్డెంట్ లకు, అబ్జర్వర్లకు,బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, ఇన్విజిలేటర్లకు తప్ప ఇతరులను అనుమతించ వద్దని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రాలలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని , ఒక్క చీఫ్ సూపరిండింట్ వద్ద తప్ప ఎవ్వరి మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, అగ్రహారం డిగ్రీ కలశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## రేపటి తరం బాగుండాలి అంటే పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి...

బొల్లారం ,జూన్ 5( మన వార్తా ప్రతినిధి:అంతోని) అల్వాల్,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యతని పోలీస్ అధికారులు వెంకట్ రావు, పరమేశ్వరి, అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బొల్లారం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు పంపిణి చేశారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాద్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ నిషేధం, నీటి సంరక్షణ, చెట్ల నరికివేత, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు పర్యావరణ పరిరక్షణ చేయవచ్చునని పోలీసులు అన్నారు. చెట్ల నరికి వేత, వాతావరణ కాలుష్యం, నీటి సమరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, కామేశ్వరి, అరుణ, మ్యాజిక్ బస్ స్టాప్ డిపిఎం సాగర్, టిఎంఓ లావణ్య, యూత్ మెంటర్స్ రెహణ, కీర్తి, లక్ష్మి, భవాణి, శైలజ, భింది, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట...

**–జడ్పిటిసి నాగం కుమార్...**

చందుర్తి ,జూన్ 5( మన వార్త ప్రతినిధి ముఖేష్ ) క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు,చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు నిర్వహిస్తున్న అది శ్రీనన్న మండల వాలీబాల్ టోర్నమెంట్ ను జడ్పీటీసీ నాగం కుమార్ బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు, టోర్నమెంట్ ను నిర్వహించిన ముందుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను సంతపురి బాలు పంపిణి చేశారు...ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల నర్సయ్య, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, నేతికుంట తిరుపతి, సంకోజీ హరీష్ దారం బాల్ రెడ్డి, మనోహర్, ముద్దల రాము, అమరబండ సాయికుమార్ క్రీడాకారులు నితిన్, వంశీ, హేమంత్, అజయ్ప్రశాంత్, శ్యామ్,గోవర్ధన్ శ్రావణ్, సునీల్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## పొత్కపల్లిలో చిరుత సంచారం...

ఓదెల, జూన్ 5( మన వార్త ప్రతినిధి ) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలోని రైల్వే గేట్ 29 సమీపంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. వివరాల్లోకి వెళితే పొత్కపల్లి గ్రామంలోని ఖలీల్ తన ఇంటి సమీపంలో సీసీ కెమెరాలను అమర్చుకోగాఖలీల్ పెంచుకుంటున్న పెంపుడు పిల్లి కనపడకపోవడంతో సిసి ఫుటేజ్ ని చూస్తుండగా చిరుత పులి సంచరిస్తున్న విజువల్స్ బయటపడ్డాయి. దీంతో పోలీసులకు సమాచారం అందించగా పోలిస్ సిబ్బందిని సంఘటన స్థలాన్ని పరిశీలించమని ,ఫారెస్ట్ అధికారులతో పాటు ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

# బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు..

**కరీంనగర్, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన బండి సంజయ్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన బండి సంజయ్ కుమార్ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువా కప్పి తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీసీ కులగణన చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎంపీ సంజయ్ సానుకూలంగా స్పందిస్తూ పై విషయాలను బీజేపీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ,జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ,యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా బండి సంజయ్ గెలుపొందినందుకు బిజెపి నాయకుల సంబరాలు..

**ఇల్లందకుంట : జూన్ 05 : ( మనవార్త ప్రతినిధి దేవేందర్ )**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీ సాధించి రెండవ సారి గెలుపొందడం తో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఇప్పటి వరకు గెలిచిన వారిలో అత్య ధిక ఓట్లతో గెలిచిన ఎంపీగా బండి సంజయ్ రికార్డు నమోదు చేసుకున్నారు. ఇంతకు ముందు ఇక్కడ భారాస (అప్పటి తెరాస) నుంచి 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ 2,05,077 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్ 2,01,077 ఓట్ల ఆధిక్యతను అందుకున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి సంజయ్ అన్న రెండోసారి పార్లమెంటులో అడుగుపెట్టడాన్ని ఒక భారతీయ జనతా పార్టీ నికార్సైన కార్యకర్తగా గర్విస్తున్నాం అని తెలిపారు. సంజయ్ అన్నకి మా కనగర్తి గ్రామం నుండి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బాణసంచా కాల్చి,డప్పు చప్పుళ్ళతో గ్రామం మొత్తం తిరిగి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,బాల్ రెడ్డి,బండి రాజు,రామంచా సంపత్,దురిషెట్ట్ ఓంకార్,ఈరబోయిన సతీశ్,మట్ట సుధాకర్ రెడ్డిదేవునూరి కిరణ్, వట్టెపల్లి శరత్ చంద్ర,కంచం రాజయ్య,బండి ఐలయ్య,భాస్కర్, పోలూ సంపత్,సప్పిడి సతీశ్,జీడి మహేందర్, వేముల అశోక్,రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడు మృతి..

**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
అప్పుల పాలై అప్పులు తీర్చలేక మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది.మృతిని తండ్రి వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పొలసాని కార్తీక్ (26) హైదరాబాదులో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తూన్నాడు.ఆదివారం తిరుపతి దేవస్థానానికి వెళ్దాం రమ్మంని తండ్రి చెప్పగా లీవు దొరకదు నేను రాను మీరు వెళ్లి రండి అని మృతుడు తండ్రికి చెప్పాడు.కూతురు అల్లుడు అందరం కలిసి తిరుపతికి వెళ్లారు.తిరుపతిలో వుండగా నాకు 50 వేల రూపాయలు కావాలని మృతుడు తండ్రికి ఫోన్ చేసి అడగగా ఇంటికి వచ్చాక ఇస్తా అని చెప్పాడు.బుదవారం పొలసాని సాగర్ రావు ఫోన్ చేసి కార్తీక్ రాత్రి పురుగుల మందు తాగి ఇంటిముందు తాగి చనిపోయి పడి ఉన్నాడు అని చెప్పాడు, ఇంటికి వచ్చాక మృతుని బావా మృతుని ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నందున అప్పు తీర్చలేనని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చనిపోతున్నట్లు వుండటంతో అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయి ఆత్మహత్య చేసుకున్నట్లు దరఖాస్తు ఇవ్వగా మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన శంకరపట్నం మండల బిజెపి నాయకులు

**శంకరపట్నం, జూన్ 05(మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా రెండోసారి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన బండి సంజయ్ కుమార్ ను శంకరపట్నం మండల బిజెపి నాయకులు బుధవారం కరీంనగర్ లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ,మండల జనరల్ సెక్రెటరీ దాసారపు నరేందర్,గో రక్షక దళ్ నేషనల్ అధ్యక్షుడు గిరిధర్ లాల్,గోరక్షకదల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు తుమ్మరాజు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**శంకరపట్నం,జూన్ 05(మన వార్త ప్రతినిధి)**
శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో తహసిల్దార్ అనుపమ రావు బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం తహసిల్దార్ అనుపమరావు మాట్లాడుతూ.. చెట్లను పెంచడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని మొక్కలు నాటడం మన అందరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ కు బదులుగా సహజమైన మరియు పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సగానికి పైగా తగ్గించడం కోసం చేస్తున్న ఈ ప్రచారంలో ఇతరులు కూడా భాగస్వామ్యులు కావడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి మమత,అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి రైస్ బ్యాగులు అందజేత..

**–అండగా నిలిచిన హనుమాన్ భక్తులు..**
**ఇల్లందకుంట : జూన్ 5 : ( మనవార్త ప్రతినిధి దేవేందర్ )**
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పొన్నం రాజు గౌడ్ 37 సంవత్సరాలు గత కొన్ని నెలల క్రితం మరణించగా అదే గ్రామానికి చెందిన కొంతమంది హనుమాన్ భక్తులు మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు... ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ పొన్నం రాజు గత కొన్ని సంవత్సరాలుగా తమతో హనుమాన్ మాల ధరించి భక్తి భావంతో ఉండేదని, ప్రతి పనిలో తమకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరితో కలిసి ఉండేవాడని గత కొన్ని నెలల క్రితం అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని చనిపోవడం బాధాకరం అని, రాజు కి భార్యా తో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారికి అండగా ఉండేందుకు హనుమాన్ భక్తులు కొంత డబ్బు జమ చేసి వారికి బియ్యం అందజేశామని తెలిపారు.. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బలబత్తుల సురేష్, కొంరాజు తిరుపతి, రమేష్, సారంగం రాంబాబు, రాజు, కుమార్, రాములు, సంపత్, శ్రీనివాస్, రాజేందర్, కుమారస్వామి,ఇతర స్వాములు, బాల స్వాములు పాల్గొన్నారు..

## వివాహిత దారుణహత్య

- అమ్మవారిపేట శివారులో దారుణం
- ఘటనాస్థలిని పరిశీలించిన డిసిపి భారీ
- నిందితుల కోసం పోలీసుల గాలింపు

**కాజీపేట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**

కాజీపేట మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేట శివారులో గల సాయినాథ్ ఎస్టేట్స్ (వెంచర్) లో దారుణం చోటుచేసుకుంది. మడికొండ సి.ఐ ప్రతాప్ తెలిపిన వివరాలప్రకారం కాజీపేట పట్టణం దర్గాతండా కు చెందిన లావుడ్య కుమారి(33) అనే వివాహిత ను బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు ముఖంపై బండరాయి తో కొట్టి హతమార్చారని సి.ఐ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 4గంటల సమయంలో 100డయల్ ద్వారా మడికొండ పోలీస్ స్టేషన్ కు ఫోన్ రావడంతో తమ సిబ్బంది వెళ్లిచూడగా మహిళ రక్తపుమడుగులో పడిఉండడం చూసి తనకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నానన్నారు. ఘటనాస్థలంలో మహిళకు చెందిన బ్యాగ్ లో పర్సు, ఒక జతబట్టలు, ఆధార్ కార్డు, కొంతనగదు ఉన్నాయని.. ఆధార్ కార్డుపై ఉన్న అడ్రస్ ప్రకారం మృతురాలి కుటుంబసభ్యులకు సమాచారం అందించామని సి.ఐ తెలిపారు. క్లూస్ టీం వారు ఘటనాస్థలిని పరిశీలించి హత్యకు ఉపయోగించిన బండరాళ్లను, కొన్ని వస్తువులను సేకరించారు. హత్యచేసిన చోట తాగిపడవేసిన ఖాళీ బీరుసీసాలు ఉండటం గమనార్హం. దీన్నిబట్టిచూస్తే హత్యకుముందు నిందితులు మద్యంసేవించి ఉండవచ్చన్న అనుమానంతో పోలీసులు అంచనాకు వచ్చారు. ఘటనాస్థలిని సెంట్రల్ డిసిపి భారీ, కాజీపేట ఏసిపి తిరుమల్ పరిశీలించారు. మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉండగా భర్త ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు.

# లేబర్ కార్డుదారులకు జమ్మికుంటలో హెల్త్ క్యాంప్

**జమ్మికుంట, జూన్ 05( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో భాగంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. జమ్మికుంట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంప్ లో గత నాలుగు రోజుల నుండి లేబర్ కార్డు ఉన్న వారందరూ వచ్చి హెల్త్ చెకప్ చేసుకోవడం జరిగింది. బిపి, షుగర్ థైరాయిడ్, కొలెస్ట్రాల్, టీబీ, హెచ్ఐవి పరీక్షలతోపాటు మరికొన్ని ఇతర పరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ వారు మాట్లాడుతూ దాదాపుగా హెల్త్ కార్డు ఉన్న వారందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారాని తెలిపారు. అదేవిధంగా పరీక్షలు నిమిత్తం ఇచ్చిన రక్త నమూనాలను కరీంనగర్ కు పంపి మూడు రోజుల్లో సంబంధిత మొబైల్ ఫోన్కు రిపోర్టులు వస్తాయని,వారం రోజుల తర్వాత స్థానికంగా రిపోర్టులో అందిస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ రాజేందర్, క్యాంపు కోఆర్డినేటర్ మహేష్,సన్నీ, సాయి ప్రణీత్, రమ్య,హరికృష్ణ,వంశీకృష్ణ, అమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'టీ' అతిగా మరిగించి తాగుతున్నారా..

ఛాయ్ అన్నింటికి మెడిసిన్. చిరాగ్గా ఉన్నా.. కాస్తా పని ఒత్తిడి నుంచి రిలీఫ్ పొందాలన్నా ఓ ఛాయ్ తాగాల్సిందే. అయితే ఛాయ్ రెగ్యులర్‌గా తాగేవాళ్లకు కొన్ని సూచనలు చేస్తున్నారు ఆరోగ్య నిపుణులు.టీ ఎక్కువగా మరిగించకూడదని సూచిస్తున్నారు. ఇందుకు రీజన్స్ కూడా చెబుతున్నారు. టీని పాలతో కలిపి తాగడం వల్ల మన బాడీకి లభించే ఎనర్జీ.. చాలాసేపు మరగబెట్టినప్పుడు నశిస్తుందట. అలాగే ఛాయ్?లో టానిన్లు అనే సహజ రసాయనాలు ఉంటాయి. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల వాటి సాంద్రత పెరిగి బాడీపై వ్యతిరేక ప్రభావం చూపుతాయంటున్నారు. దీని కారణంగా శరీరం ఐరన్?ను గ్రహించలేకపోతుందట. అంతేకాదు.. మరికొన్ని ఆరోగ్య సమస్యలు? కూడా వస్తాయట.టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల పెరిగిన టానిన్ల సాంద్రత జీర్ణ సమస్యలకు దారితీస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా అధిక టానిన్లు తీసుకోవడం వల్ల వికారం, కడుపు నొప్పి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు రావొచ్చంటున్నారు. ఛాయ్?ని ఎక్కువసేపు మరిగించడం వల్ల ఏర్పడే కొన్ని రసాయనాలు క్యాన్సర్ కారకాలను ప్రోత్సహిస్తాయట. ఛాయ్?ని ఎక్కువసేపు మరిగించడం వల్ల ఏర్పడే కొన్ని రసాయనాలు క్యాన్సర్ కారకాలను ప్రోత్సహిస్తాయట. 2013లో Nutritional Research అనే జర్నల్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం.. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల జీర్ణ సమస్యలు, ఐరన్ లోపానికి దారితీస్తుందని కనుగొన్నారు. ఈ రీసెర్చ్‌లో బీజింగ్‌లోని చైనా వైద్య విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ యువాన్ పాల్గొన్నారు. ఎక్కువసేపు టీ మరిగించడం వల్ల ఏర్పడే టానిన్లు శరీరంలో ఐరన్ సంగ్రాహాన్ని అడ్డుకుంటాయని, జీర్ణ సమస్యలు కలిగిస్తాయని ఆయన వెల్లడించారు. టీని ఎక్కువసేపు మరిగించడం వల్ల పాలలోని కాల్షియం, విటమిన్లు, విటమిన్ బి, బి12, సి వంటివి నశిస్తాయంటున్నారు. టీలో కెఫీన్ ఉంటుంది. టీ ఎక్కువ సేపు మరిగించినప్పుడు కెఫీన్ చేదు రుచి పెరగుతుంది. అలా అధిక కెఫీన్ తీసుకోవడం వల్ల ఆందోళన, నిద్రలేమి, గుండె దడ వంటి సమస్యలు రావొచ్చంటున్నారు. ఛాయ్‌లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఎక్కువ సేపు మరిగించినప్పుడు ఇవి కూడా నాశనమవుతాయంటున్నారు నిపుణులు. మొత్తంగా పాలతో టీ తయారు చేసుకునేవారు ఎట్టిపరిస్థితుల్లోనూ 3 నుంచి 5 నిమిషాలకు మించకుండా మరిగించాలని నిపుణులు చెబుతున్నారు.

# నాని సినిమా.. డైరెక్టర్ ఎవరో తెలుసా..!

**మన వార్త** నాచురల్ స్టార్ నాని ఇటీవల హాయ్ నాన్న సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఆ సినిమా తర్వాత వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్నాడు.ఈ సినిమా ఆగస్టులో విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. అయితే ఈ సినిమా తర్వాత సుజిత్ దర్శకత్వంలో కూడా మరొక సినిమా చేయబోతున్నాడు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా చేశారు. అయితే నిర్మాత డివివి దానయ్య బడ్జెట్ లిమిటేషన్స్ కారణంగా ఈ ప్రాజెక్టు నుండి తప్పకుండాట్లుగా సమాచారం వినబడుతోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ ప్రాజెక్టును తీసుకోవడానికి మరొక ఇద్దరు నిర్మాతలు రేసులో ఉన్నట్లుగా సమాచారం. అయితే ఇప్పుడు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం నాని ఈ ప్రాజెక్టుని పక్కన పెట్టాలి అని ప్లాన్ చేస్తున్నాడట. సుజిత్ కి చాలామంది నిర్మాతలకు కమిట్మెంట్లు ఉండడంతో ఈ సినిమాకి సంబంధించిన పనులు ఇంకా ఏవీ జరగడం లేదు అని అందుకే కొత్త నిర్మాతలను ఇందులోకి లాగకుండా సినిమానే పక్కన పెట్టేయాలి అని సినిమా నుండి తప్పుకున్నట్లుగా సమాచారం వినబడుతోంది. ఈ నేపథ్యంలోనే నాని తన తదుపరి సినిమా పై దృష్టి పెట్టాడట. అయితే ఆ సినిమాకి సంబంధించిన బడ్జెట్ ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతుంది. అయితే నాని తదుపరి సినిమా కోసం దాదాపుగా రెండు వందల కోట్ల భారీ బడ్జెట్ తో సినిమా చేయబోతున్నట్లుగా వినికిడి. ఇక ఇంత బడ్జెట్ తో తీస్తున్న ఈ సినిమాకి డైరెక్టర్ ఎవరు అంటే శ్రీకాంత్ ఓదెల. దసరా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత మరోసారి అదే డైరెక్టర్ తో సినిమా చేయడానికి సిద్ధమయ్యాడు నాని.

# షాకింగ్ కామెంట్స్ చేసిన మురళి మోహన్..!



**మన వార్త** హరీష్ బొల్లంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం ఓసి. ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా కౌండిన్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై బివీస్ నిర్మాతగా వ్యవహరించారు.ఇక ఈ సినిమా జూన్ 7న రిలీజ్ కానున నేపథ్యంలో ఇటీవల ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేశారు. ఇక ఈ కార్యక్రమానికి తెలుగు చిత్ర పరిశ్రమ నిర్మాత మరియు నటుడు, సీనియర్ హీరో అయినటువంటి మురళి మోహన్ తో పాటు పలువురు రాజకీయ నేతలు కూడా హాజరయ్యారు.ఈ సినిమా మొదటి టికెట్ను ఎమ్మెల్యే వెంకట్ రమణ రెడ్డి చేతుల మీదగా లాంచ్ చేసి ఫస్ట్ టికెట్ ఆయనే తీసుకున్నారు. ఇక ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మురళి మోహన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. " డబ్బులు ఉన్నంత మాత్రాన హీరో అవ్వలేరు. దానికి ఎంతో శ్రమ మరియు పట్టుదలతో పాటు అదృష్టం కూడా ఉండాలి " అని మురళి శర్మ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో బాయిల్ అవుతుంది. ఈ మూవీ ట్రైలర్ చాలా బాగుందని మురళి శర్మ తెలిపారు. ఇక ఈ సందర్భంగా సినిమా దర్శక నిర్మాతలతో పాటు పనిచేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈమధ్య చిన్న, పెద్ద సినిమాలు చాలానే వస్తున్నాయి. కానీ కథ, కంటెంట్ ఉన్న సినిమాలే బ్లాక్ బస్టర్ అవుతున్నాయి.. అని మురళీ శర్మ పేర్కొన్నారు. ఇక తెలుగు పరిశ్రమ వైపు ఈరోజు ప్రపంచమే చూస్తుంది. మంచి మంచి కథలతో కొత్త ఆలోచనలతో యువత ముందుకు రావాలి అని ఆయన అన్నారు.

# ఆ సీనియర్ నటి రీ ఎంట్రీ ఇస్తోందా..!

**మన వార్త** పాన్ ఇండియా స్టార్ హీరోప్రభాస్ నటించిన లేటెస్ట్ సినిమా కల్కి. మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను వైజయంతి మూవీస్ భారీ బడ్జెట్ నిర్మిస్తున్నారు. సుమారుగా 600 కోట్లకు పైగానే బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు భారీ స్టార్ కాస్టింగ్ కూడా ఉంది. అమితాబచ్చన్ దీపికా పదుకొనే దిశా పటాన్ని వంటి వారితోపాటు లోక నాయకుడు కమల్ హాసన్, సైతం ఇందులో పలు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. మిగిలిన పాత్రల గురించి క్లారిటీ ఇవ్వలేక పోయినప్పటికీ ఈ స్టార్ కాస్ట్ కచ్చితంగా ఉంటాయి అని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో భారీ స్టార్ కాస్టింగ్ తో పాటు మరికొందరు స్టార్స్ కూడా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఇవే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ ఇప్పటివరకు దానికి సంబంధించిన ఎటువంటి క్లారిటీ ఇవ్వడం లేదు. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఇందులో విజయ్ దేవరకొండ దుల్కర్ సల్మాన్ సైతం గెస్ట్ పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. వాళ్లతో పాటు రానా కూడా కనిపిస్తారట. అంతే కాదు నాని కూడా ఇందులో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇకపోతే కీర్తి సురేష్ బుజ్జి పాత్రకి వాయిస్ అందిస్తున్న సంగతి మనందరికీ తెలిసిందే. వీళ్లే కాదు మరెందరో స్టార్స్ ఇందులో కనిపించబోతున్నట్లుగా సమాచారం వినబడుతోంది. అయితే తాజాగా ఇప్పుడు మరొక స్టార్ పేరు కూడా వినబడుతోంది. అదే రాజమౌళి. రాజమౌళి మాత్రమే కాకుండా రామ్ గోపాల్ వర్మ సైతం ఇందులో ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారట.

# బంపర్ ఆఫర్ కొట్టేసిన బలగం బ్యూటీ..!

**మన వార్త** చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇప్పటికే ఎన్నో సినిమాల్లో నటించి ఇప్పుడు హీరోయిన్గా కూడా ఎంట్రీ ఇచ్చిన కావ్య కళ్యాణ్ రామ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బలగం సినిమాతో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. కేవలం ఒకే ఒక్క సినిమాతో జాక్పాట్ కొట్టింది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమా తర్వాత తనకి వరుస సినిమాల్లో నటించే ఆఫర్స్ వస్తున్నాయి. కానీ ఈమె మాత్రం సినిమా సెలక్షన్ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తుంది అని చెప్పాలి. అయితే చివరిగా ఈ బ్యూటీ ఉస్తాద్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ ఈ సినిమా ఊహించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోవడంతో ఇప్పుడు ఆమెకి ఆఫర్లు తగ్గాయి అని అంటున్నారు. అందుకే సినిమా అవకాశాల కోసం సోషల్ మీడియా నీ వేదికగా చేసుకొని రకరకాల ఫోటోషూట్ సర్ చేస్తూ హాట్ హాట్ గా కనిపిస్తూ గ్లామర్ ట్రీట్ ఇస్తోంది కావ్య కళ్యాణ్రామ్. అయితే తాజాగా తనకి ఒక బడా ప్రాజెక్టు వచ్చినట్లుగా వార్తలు వినబడుతున్నాయి. అది కూడా మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశాన్ని కావ్య సొంతం చేసుకున్నట్లుగా వార్తలు వినబడుతున్నాయి. హనుమాన్ ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి నిర్మాణంలో రోహిత్ అనే కొత్త డైరెక్టర్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతోంది. అయితే ఈ సినిమాకి సంబరాల ఏటి గట్టు అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసే పనిలో మేకర్స్ బిజీగా ఉన్నట్లుగా వార్తలు వినబడుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పుడు హీరోయిన్ ఎవరా అని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కావ్యా ను ఇందులో హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది.

# పక్కా పైసా వసూల్ సినిమా

**మన వార్త** పక్కా పైసా వసూల్ సినిమావిశ్వంత్ దుద్దంపూడి, అనురూప్ కటారి హీరోలుగా, విస్మయ హీరోయిన్గా శ్రీ నేత్ర క్రియేషన్స్, ఆర్ఎ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఏ.ప్రశాంత్ నిర్మించిన చిత్రం 'నమో'. ఈ చిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకులుగా పరిచయం కాబోతున్నారు. ఈ మూవీ ఈనెల 7న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ ఈవెంట్కు భీమనేని శ్రీనివాసరావు, బెక్కం వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. దర్శకుడు ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ, 'ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ప్రశాంత్ సినిమాను నిర్మించారు. మంచి కథకి, సబ్జెక్ట్కి విశ్వంత్ లాంటి మంచి హీరో దొరకడంతోనే 'నమో' సినిమాగా మారింది. అనురూప్ సింగిల్ టేక్ ఆర్టిస్ట్. విస్మయ మంచి నటి. రాహుల్ శ్రీ వాస్తవ మంచి విజువల్స్ ఇచ్చారు. ట్రైబల్ సెట్ను కిరణ్ కుమార్ అద్భుతంగా వేశారు. క్రాంతి ఆచార్య చక్కని సంగీతం ఇచ్చారు. ఈనెల 7న మా చిత్రం రాబోతోంది. అందరూ వీక్షించి విజయవంతం చేయండి' అని అన్నారు. 'నాకు కేవలం ఇది ఓ సినిమా కాదు. నాకు ఇదొక ఎమోషన్. ఆదిత్య రాసిన పాత్రలు అద్భుతంగా వచ్చాయి. లాజిక్స్ పక్కన పెట్టి మ్యాజిక్ చూడండి. సినిమా అందరికీ నచ్చుతుంది. కచ్చితంగా పైసా వసూల్ చిత్రం అవుతుంది' అని హీరో విశ్వంత్ దుద్దంపూడి చెప్పారు. నిర్మాత ప్రశాంత్ మాట్లాడుతూ, 'మా సినిమా ఆద్యంతం నవ్విస్తూనే ఉంటుంది' అని చెప్పారు.

# ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ బోణీ..

**మన వార్త** టీ20 ప్రపంచకప్ 2024లో నెదర్లాండ్స్ బోణీ కొట్టింది. గ్రూప్-డిలో భాగంగా మంగళవారం డల్లాస్ వేదికగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో డచ్ టీమ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నేపాల్ 19.2 ఓవర్లలో 106 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ రోహిత్ పౌడెల్ (35బీ 37 బంతుల్లో 5ఐ4) టాప్ స్కోరర్. నెదర్లాండ్స్ బౌలర్లు టిమ్ ప్రింగిల్ (3/20), వాన్‌బీక్ (3/18), మేకరన్ (2/19), డిలీడ్ (2/22) ఆకట్టుకున్నారు. స్వల్ప లక్ష్యాన్ని నెదర్లాండ్స్ 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఒడౌడ్ (54 నాటౌట్‌బీ 48 బంతుల్లో 4ఐ4, 1ఐ6) హాఫ్ సెంచరీ చేయగా.. విక్రమ్‌జీత్ సింగ్ (22బీ 28 బంతుల్లో 4ఐ4) రాణించాడు. టీ20 ప్రపంచకప్ 2024 గ్రూప్-బిలో భాగంగా స్కాట్లాండ్, ఇంగ్లండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న స్కాట్లాండ్ నిర్ణీత 10 ఓవర్లలో ఒక వికెట్ కూడా కోల్పోకుండా 90 పరుగులు చేసింది. ఓపెనర్లు జార్జ్ మున్సీ (41 నాటౌట్‌బీ 31 బంతుల్లో 4ఐ4, 2ఐ6), మైకెల్ జోన్స్ (45 నాటౌట్‌బీ 30 బంతుల్లో 4ఐ4, 2ఐ6) చెలరేగారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం వర్షం రావడంతో మ్యాచ్ రద్దయింది. స్కాట్లాండ్ జట్టు 6.2 ఓవర్లలో 51/0తో ఉన్నప్పుడు తొలిసారి వర్షం పడింది. చాలా సమయం వృథా కావడంతో.. ఇన్నింగ్స్‌ను పది ఓవర్లకు కుదించారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్ పూర్తికాగానే మరోసారి వర్షం పడింది. భారీ వర్షం కారణంగా తిరిగి ఆట సాధ్యం కాలేదు. దాంతో ఇరు జట్లకు చెరో పాయింట్ దక్కింది. ఒకవేళ ఆట ప్రారంభమై ఉంటే డక్‌వర్త్ లూయిస్ విధానంలో ఇంగ్లండ్ 109 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చేది. పసికూనపై విజయం సాధించాలని బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు నిరాశే ఎదురైంది.

# టీ 20 వరల్డ్ కప్ లో భారత్ సూపర్ బోణి....

మన వార్త టీ 20 వరల్డ్ కప్ 2024లో భారత్ సూపర్ బోణి చేసింది.టీ20 వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లోనే భారత కెప్టెన్ రోహిత్ శర్మ అర్ధ శతకంతో కదం తొక్కాడు. ఐర్లాండ్‌పై 52 పరుగుల వద్ద హిట్‌మ్యాన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగినా..ఈ మ్యాచ్‌తో అరుదైన ఘనత సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో 4,000 రన్స్ కొట్టిన మూడో బ్యాటర్‌గా రోహిత్ రికార్డు సృష్టించాడు.తద్వారా రోహిత్ సహచరుడు విరాట్ కోహ్లీ పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాం ల సరసన చేరాడు. అంతేకాదు అంతర్జాతీయ క్రికెట్‌లో 19 వేల పరుగుల మైలురాయికి భారత సారథి చేరువలో ఉన్నాడు. ఒకవేళ ఈ ఫీట్ గనుక 19 వేలు కొడితే ఈ ఫీట్ సాధించిన 14 బ్యాటర్‌గా మరో రికార్డు ఖాతాలో వేసుకుంటాడు. ప్రస్తుతం విరాట్ 4,038 రన్స్‌తో అగ్రస్థానంలో ఉండగా బాబర్ 4,023 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.న్యూయార్క్ వేదికగా ఐసీసీ ట్రోఫీ వేటను ఘనంగా మొదలెట్టింది. తొలి పోరులోనే ఆల్‌రౌండ్ షోతో పసికూన ఐర్లాండ్‌ను రోహిత్ సేన చిత్తుగా ఓడించింది. వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా(3/27), బుమ్రా(2/6)లు బంతితో చెలరేగడంతో ప్రత్యర్థిని భారత్ 96 పరుగులకే ఆలౌట్ చేసింది. అటు పిమ్మట స్వల్ప ఛేదనలో సారథి రోహిత్ శర్మ(52 రిటైర్డ్ హర్ట్) అర్ధ సెంచరీతో రఫ్పాడించాడు. వికెట్ కీపర్ రిషభ్ పంత్(36 నాటౌట్) ఫటాఫట్ ఆడి జట్టును గెలిపించాడు.బౌలింగ్లో హార్థిక్ పాండ్యా 3 వికెట్ తీసి ప్రతిభ చూపాడు. అతనిపై వస్తున్న విమర్శలకు అడ్డుకట్ట వేశారు. మొదటి నుంచి ఫేవరెట్ గా టి20 లో ఇండియా నిలుస్తుందని అందరు ఊహించారంటే మొదటి మ్యాచ్లో ఘనవిజయం సాధించింది ఐర్లాండ్ ఏ దశలోను రాణించలేకపోయింది.